ప్రేమించిన వ్యక్తి కోసం పదిమందికీ తన శరీరాన్ని ఆమె ఎందుకు అర్పించుకుంది?

డాక్టర్ పి.వి.రమణ కథ

# బ్లడ్ నీడెడ్

డాక్టర్స్... నా భార్యను బతికించండి ... నా దేవతను తిరిగి నాకందించండి. మీరు కోరినంత ధనమిస్తాను. నా సమస్తాన్నీ ధారపోస్తాను... నా ప్రేమ మూర్తికి ప్రాణదానం చేయండి ప్లీజ్.. ప్రొఫెసర్ రంగనాథం ప్రాధేయ పడుతున్నాడు. దీనంగా వేడుకొంటున్నాడు. లక్షలు, కోట్లు అయినా ఇస్తానంటూ డాక్టర్ల ముందు మోకరిల్లుతున్నాడు. చావు బ్రతుకుల పరిహద్దు ద్వారాన్ని అనాయాసంగా తెరిచి తుది వీడ్కోలు పలకటంలో ఎంతో ప్రసిద్ధి చెందిన హాస్పిటల్ అది. రోగై వచ్చి శవమైపోవటం అక్కడి ప్రత్యేకత. అన్ని హంగులూ ఉంటాయనుకొనే నగరంలోని పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అది.

"యాక్సిడెంట్ చాలా ప్రమాదమైంది. మా శాయశక్తులా కృషి చేస్తాం." వృత్తి మీది ధ్యాస కన్నా డబ్బు మీది యావ డాక్టర్లలో చలనాన్ని కలిగించింది.

"అయ్యా ప్రొఫెసరుగారూ... ముందు ఈ మందులు అర్జంటుగా తెప్పించండి. క్విక్" చీటి అందించారు డాక్టర్లు. రంగనాథంగారు ఆ మందుల్ని వెంటనే తెమ్మనమని తన ఆశ్రితుడికి కారు తాళం చెవులిచ్చాడు. కారు దూసుకుపోయింది.

దాని చక్రాలు గాల్లో ఆడుతున్నాయి.

ఈ హాస్పటల్‌లో అన్ని అవసరమైన మందులూ ఉండాలి గదా ఉండి తీరాలి. అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి మరి ఈ సోషలిస్టు నామాంకిత దేశంలో కాపీ మందులు అనాయాసంగా బయటకు పోయి వాటి



తాలూకు డబ్బు కాపేటలిస్టు డాక్టర్ల జేబుల్లోకి ప్రవహిస్తుంది. ఇది మామూలే ఈ మాత్రం తెలవదా పిచ్చి ఆలోచనల్లా మీరూను.

“రోగులు చావరటయ్యా.. ఈ మందులన్నీ అయిన కాడికి అమ్ముకొంటేనో అనుభవం లేని జూనియర్ డాక్టర్ ఆవేదనతో అడిగిన ప్రశ్న.

"చావనీ... పుట్టింది చావటానికే గదయ్యా చనట సందేహాలు నీవూ" సీనియర్ డాక్టర్ క్రూరమైన హాస్యం.

మరి ఈ హాస్పిటల్...

"శ్మశానికి చేరే ముందు ఇదొక చెక్‌పోస్టు"

"ఓర్నీయమ్మ సీనియర్ ముండాకొడకా... నీ గుండె చుట్టూ ఉన్నవి ఎముకలు కావురా, రావణాసురుని కాష్ఠం నుండి తప్పుకొచ్చిన కట్టె ముక్కలు. నీలో ఉన్నది స్పందించే మనసు కాదురా మరగ పెట్టిన వాగుల విషం" జూనియర్‌లో అంతర్మథన.

ఎమర్జన్సీ ఆపరేషన్ వార్డు సింగారమవుతూంది. స్ట్రెచర్ మీద మిసెస్ రంగనాథం. వార్డు బాయిల జేబుల్నిండాయి. చేతులూ కాళ్ళల్లో తిన్న డబ్బు తాలూకు శక్తి వాళ్లా మనుషుల్లా నటించారు. కత్తులు, కత్తెర్లు తళ తళమంటున్నాయి. డబ్బు వాసనతో ఇప్పటి దాకా అవి తుప్పు పట్టి ఉన్నాయి. ఉంటేనేం చస్తే రోగులే గాని డాక్టర్లు కాదుగా బడ్జెటు ఉంది ప్లాన్లున్నాయి. మంత్రిగారి మహోపన్యాసం ఉంది... కోటాలున్నాయి. కంట్రాక్టర్లున్నారు.. దిగమింగుడ్లున్నాయి. కొండ చిలువ లున్నాయి.

"రెడీ చెయ్యండి థియేటర్.. స్టెరిలైజ్ చెయ్యండి కత్తులూ... కత్తెర్లూ... జాగ్రత్తగా చూడండ్రోయ్.. అవి స్టీలువో కోటింగ్‌వో... ఈ పేషంటు ఖరీదైందిరా బాబూ.. సిస్టర్ రాలేదా... స్ట్రయిక్‌లో ఉందా.. చేయనీ.. మొన్న మనమూ చేశాంగా.. అసలింతకూ రక్తముందా.. అవును మరచాను... ఆ పేషంట్ బ్లడ్ టెస్ట్ చేశారా?... ఏ గ్రూపు రక్తం...!"

"సీనియర్ డాక్టర్ గారూ... విచిత్రం.. పరమాద్భుతం... ఈ పేషంట్ బ్లడ్ మన గ్రూప్‌లో దేనిదీ కాదు..."

"పిచ్చి వాగుడు కట్టి పెట్టు- ఏ గ్రూపులోనిదీ కాదా?"

"అవును డాక్టర్ కుళ్ళిపోతున్న ఈ వ్యవస్థ వంచన, మోసం, దగా, స్వార్థం కులాలూ అంతర్కులాలూ... ఈ సమాజమంతా వల్లకాడైపోయింది. ఈ వల్లకాడ నుండి ఈ పేషంటుక్కావల్సిన రక్తం దొరకటం అసాధ్యం"

"నోర్మూసుకో నిన్నగాక మొన్న ప్రాక్టీసు మొదలు పెట్టి నాకే మానవ చరిత్ర పాఠాలు బోధిస్తావా? ఖబడ్దార్ ఈ పేషంట్‌కు కావల్సిన రక్తం సిద్ధం చేయి"

"అయ్యో నేను నిజమే చెప్తున్నాను డాక్టర్ మన గ్రూపుల్లో ఏ రక్తమూ కాదు ఈ పేషంటుది. మీరు పరిశీలించండి"

"ఇదేమిటి రక్తం... వింతగా ఉంది. లోగడెప్పుడూ చూళ్ళేదు ఈ రకమైన రక్తం. మరిప్పుడు పేషంట్‌కు ఆపరేషన్ ఎట్లా చేయాలి.. ఈ రక్తం ఎక్కడ దొరకాలి? అవునూ ప్రొఫెసరున్నాడుగా. ఎక్కడో తంటాలు పడి తెస్తాడ్లే.. అయ్యా ప్రొఫెసర్ రంగనాథం గారూ మీ భార్యకు రక్తం కావాలి... ఆమెకు సరిపోయే గ్రూపు రక్తం

మా వద్ద లేదు. ఇదేదో కొత్త రకం.. వెళ్లి పట్టండి.. ఇంకా వెళ్ళవేమయ్యా..." సీనియర్ డాక్టర్ చిందులు రంగనాథం ఉరుకులు పరుగులు.


"మీరు కంగారుపడకండి డాక్టర్ తెస్తాడులే. ఆయన భార్యకు సరిపడే రక్తాన్ని ప్రొఫెసర్ ఆయన పని జేసే విశ్వవిద్యాలయంలో అందరూ స్వచ్ఛ మేధావులేగా మానవ రక్తం అదీ వికార్పయినది దొరక్క పోదు" సర్ది చెప్తున్నాడు కుర్ర డాక్టర్.

* * *

"ఘనమైన ఈ విశ్వవిద్యాలయంలోనవి నా సహ ఆచార్యులరా ఆర్యులారా.. దయ చూపండి.. మీ విలువైన రక్తాన్ని కొంత దానం చేసి నా భార్యను బ్రతికించండి. విద్యా వేత్తలారా మేధావి పుంగవులారా.. గుణ శ్రేష్ఠులారా ఉన్నతులారా.... కనికరించి కాస్త మీ రక్తాన్ని నా భార్య కొరకు ధారపోయండి. యాక్సిడెంట్ అయి నా భార్య చావు బ్రతుకుల్లో ఉంది. స్వచ్ఛమైన రక్తం కావాలట..! అది మీ దగ్గర దొరుకుతుందని గంపెడంత ఆశతో వచ్చాను. కాదనకండి.... చేతులెత్తి మొక్కుతున్నాను.." సహ ప్రొఫెసర్లను ప్రాధేయ పడుతున్నాడు రంగనాథం.

"నా ప్రియమైన విద్యార్థులారా.. ఈ దేశ ఆశాజ్యోతులారా... మీరైనా మీరైనా మీ నిష్కల్మష రక్తాన్ని నా భార్య కింత దానం చేయండి. మీ గురు పత్నిని బ్రతికించుకోండి... ఏమిటి నాయన్లారా అట్లా నవ్వుతున్నారు... నా భార్య చస్తే ప్రపంచానికేమీ లోటు లేదంటారా... అట్లా నవ్వకండి బాబూ పగలబడి. మీ మనసుల్లో నైనా ఇంత జాలి లేదా.. ఇది దారుణం." ప్రొఫెసర్ రంగనాథం గారు విలపిస్తున్నారు. ఎలుగెత్తి ప్రార్థిస్తున్నారు.

"ప్రొఫెసర్ గారూ... లాభం లేదు వీళ్ళ రక్తం గూడా టెస్ట్ చేశాను. ఈ రక్తాల్లో మీ శ్రీమతి గారికేదీ సరిపడదు. ఈ



రక్తాల్నిండా మానవ రక్త చిహ్నాలు గాక మరేవో వింత లక్షణాలు కన్పిస్తున్నై"

"ఏమంటున్నారు డాక్టర్... ఇంత మందిలో ఒక్కళ్ళ రక్తం గూడా నా భార్యకు సరిపోదా?"

"అవును ప్రొఫెసర్ వీళ్ళ రక్తాల్నిండా ఇంకా పేరు పెట్టని ఏవో భయంకర సూక్ష్మ క్రిములున్నాయి.. వంచన, కులజిష్టు.. వెన్నుపోటు... అడ్డదారి ప్రమోషన్లు... అవినీతి... బంధుప్రీతి.. హిపోక్రసీ... ఈ అవలక్షణాలతో వీళ్ళ రక్తం కుళ్ళిపోయింది. ఈ రక్తం ఎక్కిస్తే మీ భార్య హరీ అంటం ఖాయం..."

"నో... నో డాక్టర్. ఆమె బ్రతకాలి.. బ్రతికి తీరాలి.. ప్రొఫెసర్లు అధికార్లు నాయకులు బ్రోకర్లు లోఫర్లు పూజార్లు ఒకరనేమిటి అందరూ ఆమె రక్తాన్ని తెగ తాగారు. ఇప్పుడు ఒక్కడి రక్తం కూడా ఆమెకు సరిపడటం లేదు, నేనూ ఆమె రక్తం తాగే ఈ స్థితికొచ్చాను డాక్టర్. ఇప్పుడెట్లా డాక్టర్ ఆ త్యాగజీవిని ఆ కారుణ్య మూర్తిని ఆ దయామయిని రక్షించుకొనేదెట్లా చెప్పండి డాక్టర్" ప్రొఫెసర్‌గారి వేడికోలు.

దయ దాక్షిణ్యం ఉదారత త్యాగం ఈ లక్షణాలన్నీ ఉన్న రక్తం కావాలి ఆమెకు. ఆమె గ్రూపు రక్తం అదే. వెదకండి ప్రొఫెసర్ మానవుల్లో దొరక్కపోయినా మరే పశుపక్ష్యాదుల్లోనన్నా దొరక్కపోదు పోనీ క్రీస్తు శిలువ రక్త ధారల జాడేమైనా దొరుకుతుందేమో అన్వేషించండి. లేదు. ఆమె నిక్కడే వదిలేయండి ఆమె శవాన్ని షో కేసులో భద్ర పరుస్తాం" "షటప్ నీవూ ఒక డాక్టరువేనా ఆ ముసుగులో ఉన్న కిరాతకుడివా?"

ఆవేశంలో ఊగిపోయాడు ప్రొఫెసర్.

"నా మీద ఆగ్రహిస్తావేమయ్యా పిచ్చి ప్రొఫెసరూ. మీ మంచి కోసమే చెప్పాను. సర్లే. వెదుకు. వెదికి నీ భార్యకు సరిపోయే గ్రూప్ బ్లడ్ పట్టుకురా" హితవుగా చెప్పాడు డాక్టర్.

ఇప్పుడిదంతా వర్తమానం. దీనికి భూమికైన గతం ఉంది. ఆ గతాన్ని మీ ముందుకుతెస్తాను. తిలకించండి.

నాకు తెల్సినప్పటి నుండీ ఆ రోడ్డు మొగదలలో ఆ వరుస పాన్ డబ్బాల మాటు గానో ఆ టిక్కీ హోటళ్ళ ముందటనో మొత్తానికి అక్కడే ఎక్కడో ఒక చోట తారసపడతాడు ఆ మనిషి. రాత్రిళ్ళ మకాం మాత్రం ఆ ప్రక్కనే ఉన్న ప్రహరీ లేని కాలేజీ వరండా మీదనే. ఆ కాలేజీ బయట తరగతి గదులున్నాయే అవి రాత్రి పూట వివిధ వ్యసన పరులకు విడిది క్షేత్రాలు. వాటన్నింటిని చూస్తూనే వాటి మధ్య ఉంటూనే తన లోకమే తనదన్నట్లుగా ఉండే ఆ మనిషిని మీరు ఎప్పుడో ఒకప్పుడు చూసే ఉంటార్లెండి ఇప్పుడు మీరు గుర్తు పట్టలేకపోవచ్చు. లోగడ సంగతి ఎందుకు గాని ఆ మనిషి వివరాలివి. పేరు: నిర్వికారం, వృత్తి: మానవ సమాజంలో అడుగంటిన మానవత కోసం అన్వేషణ బరువు పది టన్నుల నిస్పృహ, ఎత్తు: ఆకాశం

కొసలంటూ ప్రాకిన విషాద జ్ఞాపకాల తీగెలు వ్యాపకం స్వచ్ఛమైన నవ్వును మాటను మూడాలన్న ఆరాటం అనుభవాలు యూనివర్సిటీల్లో తిష్టవేసిన మేధావి దొంగల వంచనకు కుట్రలకు బలైపోయిన బంగారుభవిష్యత్తు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ప్రాణ దానం చేసిన అమాయకపు అర్ధాంగి మిగిల్చి పోయిన విషాద స్మృతుల చిచ్చు. విశేషం. ఆకలి దప్పుల పట్ల ఆసక్తి లేక పోవటం విద్య యం.ఎల్ గోల్డ్ మెడల్ ప్రత్యేక గుర్తులు అస్థి పంజరం లాంటి దేహంనుండి కార్చిచ్చులా జ్వలించే కళ్లు.

ఇవన్నీ ఆ మనిషి ఆనవాళ్లు. మీరిప్పుడు తేలిగ్గానే అతన్ని గుర్తు పట్టొచ్చునుకొంటాను ట్రైజేయండి.

ఆ మనిషి మళ్ళీ నవ్వుకొన్నాడు తనలో తాను. అది జీవంలేని నవ్వే అయినా ఎన్ని ప్రాపంచిక పారమార్థిక సత్యాలో ఆ నవ్వులో దేవుడు ఉన్నాడో లేడో కాని అందరికీ చావును సమానం చేశాడు. అచ్చమైన సోషలిజం అమలు జరిపాడు ఈ విషయంలో... కోటీశ్వరుడికి పది వేల సంవత్సరాలనీ నిరుపేదకు ఇరవైల సంవత్సరాలు మాత్రమేనని ఆయుస్సుకు వర్గీకరణం చేసి పెట్టాలే.. దేవుణ్ణి మనసారా అభినందించాడు ఆ మనిషి.

ఆ మనిషి ముందుకు సాగాడు కాలేజీ కాంపౌండ్ ప్రక్కనే ప్రభుత్వ సారా దుకాణం. అతని నరాలు గుంజినై నాలుక అర్చుకు పోతున్నది. "వారే ఒక్క ఏభై గ్రాములు అప్పు పోయండిరా... నాలుక పిడచ కట్టుకుపోతున్నది. కాళ్ళు తేలిపోతున్నాయి. పోయ్యరామీరు. డబ్బే మీ ప్రాణం. ఆ రంగు కాగితాలే మీ జీవం..." ఆ మనిషి పెదాలు దాటని గొణుగుడు.

ఎందీయవ్వారం పంతులూ... తాగుడు మా జోరైందంటగా వాడు ఆ వ్యాపారి పరచాకం.. ఈ వ్యాపారి గాడికి డబ్బే లోకం గల్లా పెట్టే ముందు నల్లదున్నపోతులా వీడు ఆ రంగు కాగితాల రంగుపోతే వీడి బతుకు సంగూ పోతుంది. క్లోజ్ పాంపిల్లలా వీడికి సంతానం. ఆ ఇనపెట్టె కాపలాకు వీడు పెళ్ళానికి మల్లె పూలు పట్టుకెళ్తాడు ప్రతి సాయం కాలం.. అయినా ఆ గదంతా పాచి కంపే. ఎన్ని నగలు దిగేసుగున్నా వీడి పెళ్లాం ఎలుగుబంటిలానే ఉంటుంది. ఆ ఇల్లంతా వీడి పెళ్ళాం చెమట కంపే... వీడు గూడా



### గుర్తు

"అదేమిటి? నీ వాక్కాకు ముడి వేసింది!" అడిగాడు శ్రీకాంత్.
"ఉత్తరాలు పోస్ట్ చెయ్యమని గుర్తుగా మా ఆవిడ వేసింది!" అన్నాడు రేవంత్.
"మరి వేశావా?"
"లేదు! ఉత్తరాలు ఇవ్వటం తను మర్చిపోయింది!" దిగులుగా అన్నాడు రేవంత్.
—శేఖర్ (హైదరాబాద్)

అపహాస్యం చేస్తున్నాడు: ఫూల్ ఆ మనిషిని కాలుస్తున్న వేదన రాక్షసి కురుపులా వ్యాపించి అంతరంగాన్ని కొరుక్కు తింటున్న క్షోభ రాస్కెల్స్... వీళ్ళకేం తెల్సు.. ఈ కాగిన గుండెను చల్లార్చుకోటానికే ఈ మందు.. అసలు శివుడెందుకు మింగాడు విషాన్ని.. దేహం అహం.. దాహం అన్నింటి నుండి విముక్తి... లోకముక్తికి సత్యం.. సౌందర్యం.. శివం.. తాదాత్మ్యం.. అందుకే నేనూ మింగుతున్నాను ఈ విషాన్ని. దేహం కోవెలైతే గర్భగుడి కుక్షి. మండపం సారా కొట్టు. మంటలు పంటలైనా మత్తు కళ్ళ ముందు చల్లని వెలుగు. అసలు వీళ్ళకేం తెల్సు. శతాబ్దాల వ్యధిత గుండెల గోడు. కారుణ్యం కార్చే కన్నీళ్ళ విలువ. వీళ్ళంతా ఆర్ద్ర మానవతా తంత్రులు తెగిపోయిన చవటలు. నటనలతో నక్క వినయాలతో వంగి వంగి దణ్ణాలతో నలిగి చచ్చే కృత్రిమ జీవితాలు వీళ్ళవి. ఆ మనిషి మనసునంతా ఆక్రమించుకొంటున్న వేదనాక్షర అనుభూతులు.

'తొలుగు తొలుగు దారినిండి- అలగా జనం-నీయమ్మ కడుపు మాడ దూరంగా జరగరా - మడి కట్టుకొన్నాను. పూజారి విసుగుదల ఆ మనిషి నిర్వేదంగా నవ్వుకొన్నాడు పూజారిని చూసి.

వీడప్పుడే దేవాలయానికి పెద్ద భక్తుడి పోజులో పది మందిని ఆకట్టుకోవాలన్న దొంగ వేషం. ఈ శరీరమే వీడికి సర్వస్వం. శరీరం నశిస్తుందిరా.. ఆత్మేరా శాశ్వతం అయినా వీడికి అజ్ఞానం లేదు.

**...రాదు కూడా... కడుపు కక్కుర్తి కపట వటన... దొంగ వ్యాపారికి, హంతకుడికి... దోపిడి నాయకుడికీ, శతాయుష్మాన్ భవ అంటూ వీడి శఠగోప దీవెనలు... భలే దేవుడు... చీకటి గదిలో వాదిగిన పిచ్చి నవ్వాని.**

**ఆ మనిషి నడుస్తున్నాడు; కరుడుగట్టిన మానవతా ద్వారాల నుండి సూక్ష్మాతి సూక్ష్మంగా ఇంత ఆప్యాయతా కాంతిరేఖ కన్పిస్తుం దేమోనన్న ఆశతో... ఆరాటంతో; ఎవరక్కడ ... ఎవరహో...**

నిద్రరాని రాత్రి; వికారంగా **మొరుగుతూ వుంది. ఆ వికార నీడల్లో అనాగరిక మానవ జీవన అలమటింపు సవ్వడులు; స్వార్థం నిప్పుల కొలిమిలో దగ్ధమైపోతూ నీతి నిజాయితీలు చేస్తున్న ఆర్తనాదాలు... వెర్రి తలలు వేస్తున్న విజ్ఞానం... పుచ్చిపోయిన పురుషార్థాలు, రక్తదాహాల సైరన్ మోతలు; కామకక్కుర్తి కేరింతలు... ఈ ప్రపంచం ఇప్పుడు ఒక వధ్యశాల; ఈ వధ్యశాలపై, నరవారీల అసభ్య శృంగార నృత్యాలు... థివక్... థివక్ తద్దివక్ థివక్...వొరిగిపోతున్నది భూమి... సముద్రం గుండె ఘోషతో ఉక్కిరి బిక్కిరై పోతున్నది. ఊరవతల మర్రిచెట్టుకు బలవంతపు రాజకీయాల ఉరి... అభాగినుల ఆత్మాహుతులు... ఓట్లు... నోట్లు సారా...మత్తు... ప్రజాస్వామ్యం...**

అధికారం... ఈ మృత్యుయాత్ర తిరువాళ్ళల్లో ఎవరికి వారే తలకొరివి పెట్టుకొంటున్న నాగరిక జనాలు... పాప పి..., ఆ మనిషి అంతరంగం అలసిపోయింది. ఆ మనిషి తలలో పేరుకుపోతున్న శూన్యం... మెదడులో పురుగు... ఆకాశం ఇంకా ఎందుకూలందో... పోనీ తన గుండె ఎందుకాగదో... మట్టిని మండించే సూర్యుడు రాత్రి పారిపోతాడు పిరికి వాడిలా; చెత్తకుండీల ప్రక్క నిద్రించే నిర్భాగ్యులు కాలం తీరాలపై కనుమూస్తారు.. ఏరీ వాళ్ళకు హారతులు పట్టి స్వాగతం
చెప్పేవారు...పోనీ తనకింత చేయి ఆసరా అందించే దయార్ద్రులు... ఎవరూ లేరా... ఒక్కరూ రారా... సప్తమిరాత్రి, మసక మసక వెల్తుర్లో, జీవన మూల్యాలతో ఆ మనిషి వ్రాస్తున్న మహాకావ్యానికి, సుభాషితాలు అందిస్తున్న నిద్రాణ ప్రకృతి.

"ఈ జబ్బు నన్ను తినేసిందండీ... మిమ్మల్ని ఒంటర్ని చేసి వెళ్తున్నాను" మూతపడ్డ ఎండిన పెదాల్ని పెల్చుకుని నిస్రాణగా అంది ఆ మనిషి భార్య.

"నువ్వు చచ్చిపోవు... ఎప్పటికీ చచ్చిపోవు..." దీనంగా ఆమెనే చూస్తూ అన్నాడు. పాలిపోయిన ఆమె పెదాలమీద జీవంలేని నవ్వు, కరువుగా క్షణకాలం మెరిసిమాయమైంది. ఆమె గుండెల కొలిమి ఆరింది. శక్తి లేకపోయింది. పంజరం మిగిలింది బోసిగా. ఆ మనిషి సగం చచ్చిపోయాడు. జీవన మృత్యుతీరాల మధ్య ఎండిపోయిన పాయలా అయ్యాడు. తన చుట్టూ అల్లుకొని, కష్టాల్ని, బాధల్ని పంచుకొంటూ, దయగా సాకుతూ వచ్చిన అర్ధాంగి దూరమవటంతో ఆ మనిషి బజార్నపడ్డాడు.

ఆ మనిషికి, యూనివర్శిటీ గోల్డ్ మెడల్



### జంతు ప్రపంచం

నీటిలో ఉండే "కటిల్ ఫిష్" అనే ఓ చేపకు మూడు గుండెలుంటాయి!

కొలంబియాలో వుండే కోకోయ్ అనే కప్ప విషజంతువు! దాని నోటినుంచి విషం పొంగలాగావస్తుంది! ఒక ఔన్సు విషంతో కనీసం లక్షమందిని చంపగల ఈ భయంకర కప్ప అంటే అందరికీ హడలే!

జూపిటర్

ఇచ్చినప్పుడు... దరిద్రం కమ్ముకొన్న ఆ కొంపలో ఇహ అంతా సంబరమే వచ్చి పడుతుందని మురిసిపోయిన అమాయకపు తల్లి... తనకు చేదోడై సంసారానికి ఆసరా ఇస్తాడని భ్రాంతిలో పడ్డ తండ్రి... ఇంటర్వ్యూల్లోని ఉద్యోగాలన్నీ అమ్ముడైపోతున్నప్పుడు, పెద్దవాళ్ళ సంతకాలకే పరిమితమై పోతున్నప్పుడు... ఆ మనిషి ఆశలు అంతరించిపోతున్నప్పుడు... ఆయన తుది వీడ్కోలుకు తలొంచి వెళ్ళిపోయారు తల్లిదండ్రులు.

ఆ యూనివర్సిటీ లెక్చరర్ ఉద్యోగం సైతం అన్ని అర్హతలూ ఉన్న తనను కాదని, కుట్రలు, కుతంత్రాలతో తన కూతురికే ప్రొఫెసర్ ముడుపు కొట్టేసరికి, ఆ మనిషిలోని ఆశలన్నీ బూడిదైనాయి.

యూనివర్సిటీలు సైతం విద్యావేత్తల వంచనా కేంద్రాలుగా మారిపోవటంతో ఆ మనిషి విరక్తుడయ్యాడు.

బ్రతుకు అగమ్యమైంది. భవిష్యత్తును కాలానికే వదిలివేశాడు. ఆ కాలం చేసిన అనేకానేక గాయాలతో రాటు తేలిపోయింది ఆ మనిషి శరీరం.

వాన రాబోయే సంకేతం, పిడుగు ధ్వని... కళ్ళను చిలుస్తున్న మెరుపులు... దీనమ్మ దీనికి తొందరే... ఉన్నవాడికే దేవుడు మళ్ళీ వరాలిచ్చినట్లు... ఈ వర్షమూ వద్దన్నకొద్దీ వస్తుంది... లేనప్పుడు రానే రాదు... కాలేజీ వరండాలో ముడుచుకు పడుకొన్న ఆ మనిషిలో అసహనం:

అప్పటిదాకా, మానవాధముల పడక తొక్కిళ్ళలో నలిగి, కామపు బుసల్లో కమిలి, నీరసంగా వచ్చి కూలబడింది సావిత్రి. వచ్చిన అతిథివైపు చూశాడు ఆ మనిషి.

"ఈ తిరుగుళ్ళు మానుకోరాదు..." అవసరంలేని ఆ మనిషి పరామర్శ.

"ఏం ఎందుకు మానాలి? నేనేమన్నా నీలమణులకోసం ఆరాటపడుతున్నానా? నింగినందుకోవాలని ఆశపడుతున్నానా?" ఆ మనిషిని పరిశీలిస్తూ అంది సావిత్రి.

"ఈ చెడ్డ పనెందుకు?"

"బ్రతకటానికి. ఆ మాత్రం తెలియదా పిచ్చి సంతులా!"

"బ్రతకటానికేనా?"


"పిచ్చి సంతులా; ఈ లోకాన్ని చదివాననుకొన్నాను. సముద్రంలో ఉంటూ గూడా ఉప్పురుచి ఎరుగనట్లు ఉన్నావంటే వింతగా ఉంది"

"సమర్థించుకోవటం గాదు; సరైన సమాధానం చెప్పాలి."

"ఈ వ్యాపార ప్రపంచంలో మంచి చెడులను పరిశీలించే దశలోనే ఇంకా నీవు ఉన్నావంటే చిత్రంగా ఉంది నాకు. నేను చేస్తున్నది చెడుగా నీ కనిపిస్తున్నప్పుడు, అసలీ ప్రపంచంలో

చెడుగాని దింకే ముంటుంది చెప్పు. నిజమే; నా బ్రతుకు బజారు భాగోతమే; నేనిట్లా చేస్తున్నది వాళ్ళ కొవ్వెక్కి కాదూ, కామం తలకెక్కి కాదు. ముగ్గురు చెల్లెళ్ళకు అక్కనైన నాకు, పేద నాన్న, లాంఛనాలతో పెండ్లి జరిపించలేదు. తన అసహాయం, దరిద్రం, పెండ్లి కొడుకుల సిగ్గువిడిచిన బేరసారాలు అయిన్ని బలితీసుకొన్నాయి. తమ్ముడి ఉద్యోగం కోసం ఆఫీసర్ని వేడుకొంటే, వాడు నా శరీరంపై ఆరాటపడ్డాడు.

అవసరం నన్ను బలహీనురాల్నిగా మార్చింది. ఆ ఆఫీసర్ గారు, బద్మాష్ నా శరీరాన్ని భోంచేశాగ్గాని, తమ్ముడికి ఉద్యోగం ఇవ్వలేదు. తమ్ముడు ఉద్యోగం చేస్తూ అభివృద్ధిలోకి వచ్చాడు. చెల్లెళ్ళకు తిండి పెట్టాలన్నా, చదువు సంధ్యలు చెప్పించాలన్నా నేసి నరకంలో కూరుకుపోక తప్పదన్న విషయం తెలిగ్గానే తెలిసొచ్చింది. అయినా గుడ్డిలో మెల్లలా, తమ్ముడూ చెల్లెళ్ళను లాలనగా చూస్తూనే ఉన్నాడు. నా పరిస్థితే సంతులూ... గాలిలో దీపంలా... ఇలా... అది సర్లేగానీ... పొద్దుణ్ణుంచి చుక్కైనా వేశావా లేదా కడుపులో, ముఖమంతా పీక్కుపోయింది. ఇంద... ఈ వంద గ్రాములూ కడుపులో వేసుకో... ఉషారొస్తుంది... అసలే వర్షమొచ్చేట్లు ఉంది..." బొడ్డులో దోపిన చిన్న సారా సీసా తీసి ఆ మనిషి కందించింది సావిత్రి. ఆ మనిషి ముఖం వికసించింది. ఆబగా ఆసీసా అందుకొని ఆ ద్రవాన్ని గొంతులో పోసుకొన్నాడు.



"ఏమనుకోకు సావిత్రీ... నేనేదో అన్నానని; నేనంటే నీ కేందుకీ అభిమానం?"

"ఉట్టి అభిమానమే కాదు పంతులూ, నీవంటే నాకు ఆరాధనా. మంచి మనసునీది; దయనిండిన హృదయం నీది. నీ ఆడది చనిపోతేమర్చిపోలేక, మనసు మళ్ళించుకోలేక అల్లాడి పోతున్నావ్; తాడూ బొంగరం లేని బ్రతుకులో ఉన్నావ్. ఉన్న పంతులు ఉద్యోగం వదిలేసి బ్రతుకును భగ్నం చేసుకొన్నావ్. ఇదంతా ఆ చచ్చిపోయిన ఆడదానిపై నీవు పెంచుకొన్న మమకారమే; ఆ అభిమానంతోనే, లోకం మెచ్చుకొన్నా, తెగడుకొన్నా పట్టించుకోకుండా ఆమెనే మనసులో పెట్టుకొని జీవిస్తున్నవ్. బ్రతికుండగానే ఇంటి ఆడదాన్ని కాల్చుకుతినే ఈ సన్నాసి మగవెధవలకన్నా ఎన్నో రెట్లు ఉన్నతుడివి నీవు. ఈ పెళ్ళాల్ని కాల్చుకుతినే మగవెధవలందరూ పెద్ద ధనవంతులైనా గొప్ప అధికార్లైనా, నీ కాలిగోటికి సాటిరారు పంతులూ... ఇది నిజం..."

ఆ మనిషి సావిత్రివైపే చూస్తుండిపోయాడు. సప్తమి చంద్రుడు మసక మసగ్గా వెలుగుతున్నాడు. సావిత్రి లేచివచ్చి ఆ మనిషి నీపుకానుకొని కూర్చొంది. ఆ మనిషి ఇవతలకు జరగబోయాడు.

"భయపడకు పంతులూ... ఇంత మాత్రానికే మైలపడిపోవులే. చనిపోయిన నీ ఆడది కళ్ళెర్రజేయదులే" గల గల నవ్వుతూ అంది సావిత్రి.

"నాకిట్లా నచ్చదు"

"పోనీగానీ పంతులూ..., నీకూ నాకూ గూడంటూ లేదుగదా; ఇద్దరం కల్సి ఓ గూడు ఏర్పర్చుకొంటే...?!"

"అంటే..."

"నా మెళ్ళో తాళికట్టు; నా మనిషిగా ఉండు"

"నీకూ నాకు పెళ్ళా!? ఎవరైనా వింటే నవ్వుకొంటారు.

"ఆ ఎవరైనా నవ్వుతారనే విషయం మర్చిపో పంతులూ; ఒకళ్ళ కోసం గాదు మనం బ్రతికేది. అసలు ఒక్క వెధనైనా మనల్ని సానుభూతితో ఆదుకొన్నాడా? కనీసం 'అయ్యో' అని అనగలిగాడా? మరెందుకు ఈ వెధవల్ని గూర్చి భయమూ, బెంగాను నీకు" ఆ మనిషి సావిత్రివైపే విశ్చలంగా చూస్తుండిపోయాడు.

"పంతులూ... నా మనసులో ఓ పథకముంది. దాన్ని అమలు చేసుకొంటే మనిద్దరికీ ఏలోటూ రాదు జీవితంలో : ఈ వెతుకులాట బ్రతుకూ ఉండదు. నీవూ సహకరించాలి నాకు."

"ఏ విధంగా?" ఆ మనిషిలో ఏదో అనుమానం.

"నన్ను అనుమానించకు పంతులూ; పట్టువిడిచి నే చెప్పేది సొంతం నిను. ఈ జన్మంతా నీ పాదపూజ చేస్తేనైనా, నా పాపం కొంత కరిగిపోతుందన్న ఆశేగానీ, నిన్ను మోసం చేయాలని గాదు పంతులూ; నన్ను నమ్మితే నా మనసులో ఉన్న ఆలోచన నీకు చెప్తా."

"చెప్పు".

"అమ్మ: కనికరించావు పంతులూ; అంతేచాలు; నా మెళ్ళో నిన్ను తాళికట్టమన్నది, నిన్నడ్డం పెట్టుకొని, అడ్డమైన తిరుగుళ్ళూ తిరగాలని కాదు; ఈ మగపురుగుల బుద్ధినాకు బాగా తెల్సు. ఇంటి ఆడదున్నా పరస్త్రీ పొందుకోసం పడిగాపులు పడ్తారు. ఆ పరస్త్రీ వివాహం అయిందైతే, ఆమెను న శపర్చుకోవాలని అంగలారుస్తారు. పెళ్లైన ఆడదాన్ని లొంగదీసు కోవటమంటే ఈ వెధవలకు హిమాలయం ఎక్కినంత సంబరం. ఎడారిలో ఒయాసిస్సు లాటిది ఈ దౌర్భాగ్యులకు పరాయి ఆడదానిమీది వ్యామోహం., దొంగసొమ్ము అంటే అంత మజాలే; వీళ్ళు బతుకే దొంగ బతుకు కదా... ఈ ఒక్కసారి నా మాట విను పంతులూ; నేను కొత్తగా చెడిపోయేదేం లేదు. ఆ ఆఫీసర్‌గాడి ఆకలికి ఆహుతైనప్పుడే నా బతుకు గాడితప్పింది. నీకా వెధవ లెక్చరర్ పోస్టేగాదు; అదే యూనివర్శిటీలో నీవు ప్రొఫెసర్ నయ్యేటట్లుగా నేను ప్రయత్నిస్తాను. అందుకోసం నా జీవితాన్ని ధారబోస్తాను. అంతా వ్యాపారమయం అయిపోయిన ఈ ఊసరవెల్లి ప్రపంచంతో మనమూ వ్యాపారం చేద్దాం. లొంగదీసి కాళ్ళకింద పెట్టు కొందాం. మంచివారికి శక్తికి మించి తోడ్పడదాం. ఇంతకన్నా జీవితానికి సార్థకత వేరే ఏముంటుంది చెప్పు... మన జీవితాలకు ఇంతకు మించిన చరితార్థమేముంటుంది చెప్పు. మరి తాళి కడతావా నా మెళ్ళో; నా యీ కోరిక మన్నిస్తావా పంతులూ".

అనునయంగా, లాలనగా, అర్థింపుగా అంది సావిత్రి.

"నా కోసం ఇంత త్యాగం ఎందుకు చేస్తున్నావ్ సావిత్రి!?"

"ఇది కేవలం త్యాగమే కాదు; నీకు నా బతుకును నీరాజనం చేసి, అట్లానన్నా పునీతమై పోదామన్న ఆశకూడా" నిండుగా చెప్పింది సావిత్రి.

ఆ మనిషి కాగికాగివున్న హృదయం మీద సావిత్రి మాటలు మంచుజల్లుల్లా పనిచేశాయి. ఆత్మీయతతో అతని మనసు ఆర్ద్రమైంది. ఆ మనక

వెన్నెల్లో ఆ రాత్రి తొలిసారిగా ఒకరిలో ఒకరు వొదిగిపోయారు.

* * *

సరిగ్గా ఇరవై సంవత్సరాలు దొర్లిపోయినై. ఆ మనిషిని, అతని ఉన్నతినీ అంచెలంచెలుగా పెంచుకొంటూ వచ్చింది సావిత్రి. 'గొప్పింటి సంసార స్త్రీ' ఎరతో ఆ మనిషి భవిష్యత్తుకోసం అవసరమైన వాడినల్లా ఊరించింది. ఉడికించింది. ఊడిగమూ చేయించుకొంది. పెద్దపెద్ద అంతస్తుల్లో ఉన్న మగపురుగుల కామ దాహం తీర్చింది. తన అవసరాలూ నెరవేర్చుకొంది. కొల్లలు కొల్లలుగా సంపాదించిన డబ్బునంతా అభాగినులకోసం, అనాథలకోసం, వారి ఆశ్రయం కోసం ధారపోసింది. ఎందరో అభాగ్యులైన ఆడపిల్లలకు పెద్ద దిక్కై వివాహాలు జరిపించింది. ఎన్నో శరణాలయాలకు ఇబ్బడి ముబ్బడిగా, దానధర్మాలు చేసింది. ఆ మనిషిని తాను ఆశించిన అందలం ఎక్కించింది. ఆ మనిషి భవిష్యత్తుకోసం తాను కప్పురంలా కరిగిపోతున్నా అదే మహాద్భాగ్యంగా ఆనందించింది.

* * *

మళ్ళీ గతాన్ని వెనక్కి మళ్ళించి, వర్తమానంపై దృష్టి నిలుపుదాం. ఆ మనిషే ఇప్పటి ప్రొఫెసర్ రంగనాథం. అతని అనురాగాల అర్ధాంగే ఇప్పుడు సావిత్రమ్మ' ఇప్పుడా సావిత్రమ్మగారికే సీరియస్ యాక్సిడెంట్; ఆమెకు రక్తం కావాలి. మమత, మానవత, త్యాగ ఉదారతలు మనుగడ సాగించడానికి సావిత్రమ్మగారు బ్రతికితీరాలి; ఎక్కడ; స్వచ్ఛమైన ఆ మానవరక్తం ఎక్కడ? ఎక్కడనో...!

"వాత్సల్యం, దయ, ప్రేమ, మమకారాలు నిండిన ఆ గ్రూపురక్తం ఎక్కడా? ఎక్కడయ్యా" డాక్టర్ల పరుగులు "విజ్ఞత, వివేకం, సంస్కారం, ఉదారతలు నిండిన. ఆ రక్తం ఎక్కడుందయ్యా బాబూ... దయచేసి చెప్పండి" యూనివర్శిటీలనుండి ప్రొఫెసర్ల ఉరుకులు. "సమత, మమత, సహృదయత, సహోదరతలు నిండిన ఆ మానవరక్తం ఎక్కడనో" సంఘ సంస్కర్తల అరుపులు. "నీతి, నిజాయితీ, సేవా త్యాగాలు నిండిన రక్తం ఎక్కడ దొరుకుతుందో ఒక్కరూ చెప్పరేమయ్యామానవులారా..." నాయకుల గావుకేకలు.

బ్లడ్ నీడెడ్... మంచికోసం... మానవతకోసం... మానవ జాతి అస్తిత్వం కోసం... స్వచ్ఛమైన మానవ రక్తం అవసరం... ఎక్కడనో బ్లడ్.. మోస్ట్ అర్జంట్లీ నీడెడ్...